తెచ్చిన ఆనందంతో ఓలలూగుతూ యుగమో క్షణంగా యిరవైయ్యేళ్ళ జీవితాన్ని హాయిగా నెట్టేసింది సుగుణ ఏనాడు తనకంటూ ఓ సమస్య లేకుండా పెంచి పెద్ద చేశాడు సత్యన్నారాయణ గారు అలా పెరిగిన సుగుణకు గత నెలలో వినయ్ చేతుల మీదుగా మూడు ముళ్ళు పడ్డాయి

వినయ్ తండ్రి దశరదరామయ్య ఒకప్పుడు విశాఖ పట్నంలో పేరుమోసిన లాయరు పక్షవాతం రావడంతో ఆయన కోర్టుకు పోలేని పరిస్థితివల్ల ప్రాక్టీసు అంతా అడుగంటి పోయింది దశరథ రామయ్య పెద్ద అల్లుడు హైదరాబాదులో ప్రముఖ కంపెనీకి సెక్రటరీ ఎన్నో కంపెనీలపై అజమాయిషి పలుకుబడి ఉన్నవాడు ఆ పలుకుబడితోనే దశరదరామయ్య కొడుకు వినయ్ డిగ్రీ కాగానే హైద్రాబాదుకు పంపించి మంచి కంపెనీలో ఎకౌంట్స్ ఆపీసరు ట్రైయినీగా వేయించి తర్వాత సంవత్సరానికే ఎకౌంట్స్ ఆపీసరు అయ్యేలా చేశాడు అల్లుడు

వినయ్ ఉద్యోగం చేస్తూ ఒంటరిగా ఉండాల్సిన కర్మ యేమిటని దశరథ రామయ్య అతనికి సంబందాలు వెతకటం ప్రారంబించాడు ఎన్నో సంబందాలు చూశాడు కొంతమంది అమ్మాలు వినయ్‌కు నచ్చకపోతే మరి కొందరు ప్రైవేటు ఉద్యోగం ఎప్పుడుంటుందో ఎప్పుడు ఊడుతుందోనన్న బయంతో పిల్లనివ్వడానికి ముందుకు రాలేదు యిలా కొన్ని సంవత్సరాలు వినయ్ పెళ్లి ప్రయత్నం ఎ ఒడ్డుకు రాలేదు

ఈ లోపల వినయ్ తన బావగారు కుదిర్చిన కంపెని యాజమాన్యంతో గొడవపడి వేరే కంపెనీలో చేరాడు ఈ కారణంగా వినయ్‌కు అతని బావగారికి మధ్య బేదాబిప్రాయాలు తలెత్తాయి యిప్పుడు వినయ్ బావగారింటనుంచి మకాం బంజ రాహాల్స్‌కు మార్చేశాడు అయినా అప్పుడప్పుడు బావగారి దగ్గరికి అదికూడా తన అక్కయ్యను చూడటానికంటూ వెళ్లేవాడు

వినయ్ అవస్థలు చూడలేక వాళ్ళక్కయ్య కూడ సంబందాలు చూసి ప్రయత్నంలో అడుగు



